జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం





ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం 29 ఆగస్టు 2026 పేజీలు : 8


## ఐటీఐ సమస్యల పరిష్కారానికి రూ.54.50 లక్షల నిధులు




# ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందించాలి



- అమృత్ 2.0, ఆసుపత్రి పనులు వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- ఓటరు జాబితా సవరణ, భూ రీ సర్వే పారదర్శకంగా చేపట్టాలి

## దేవదుర్గ బంగారం రాగి బ్లాక్‌లో ఖనిజ అన్వేషణ పనులను వేగవంతం చేయాలి

- హట్టి గోల్డ్ మైన్స్ సాంకేతిక అనుభవాన్ని వినియోగించుకోవాలి
- సింగరేణి అధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు



## మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసులు ఇవ్వాలి



# నర్సరీ బాలుడిని చితకబాదిన టీచర్

మానవత్వం లేని టీచర్ పిల్లాడిపై ప్రతాపం

బోథ్ వేదం పాఠశాలలో ఘటన

ఎనిమిది నిమిషాల పాటు కొట్టిన వైనం

బాలుడి చెవి, చెంప, వీపు పై గాయాలు

పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయురాలిపై కేసు నమోదు

**బోథ్, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్ర లోని వేదం పాఠశాలలో నర్సరీ చదువుతున్న రుద్వేద్ రెడ్డిని ఓ ఉపాధ్యాయు రాలు చితకబాదిన సంఘట న ఆలస్యంగా వెలుగు చూసింది. బుధవారం విద్యా ర్థి రుధ్వేద్ రెడ్డినీ తరగతి గదిలో తీవ్రంగా కొట్టడంతో చెవి, చెంపలు, వీపుపై వాతలు ఏర్పడ్డాయి. అలాగే ఈ విషయాన్ని తల్లిదండ్రు లకు చెపితే ఇంకా కొడతా నని టీచర్ చెప్పడంతో విద్యార్థి భయంతో తల్లిదండ్రులకు చెప్పలేదు. కానీ విద్యార్థి తల్లి బాబు ఒంటిపై గాయాలను గమనించి అడగగా తన టీచర్ కొట్టిందని వెక్కివెక్కి ఏడ్చుకుంటూ చెప్పాడు. దీంతో తల్లిదండ్రులు గురువారం టీచర్ ను నిలదీశారు. కానీ సదరు టీచర్ మొదట తాను కొట్టలేదని ఇద్దరు విద్యార్థులు కొట్టుకోవ డంతో గాయాలు అయ్యాయని బుకాయిం చిందని తల్లిదండ్రులు తెలిపారు.



# ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందించాలి

### అమృత్ 2.0, ఆసుపత్రి పనులు వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

### ఓటరు జాబితా సవరణ, భూ రీ సర్వే పారదర్శకంగా చేపట్టాలి

**మంచిర్యాల, 28, ఆగస్టు (ప్రజాజ్యోతి):** ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు లేకుండా నిరంతరాయంగా నీటి సరఫరా అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం చెన్నూర్ పట్టణంలో అమృత్ 2.0 పథకం కింద కొనసాగుతున్న నీటి ట్యాంక్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రతిరోజూ నిరంతరాయంగా తాగునీరు అందించేందుకు చేపట్టిన అమృత్ 2.0 పథకంలోని నీటి ట్యాంక్ నిర్మాణం, పైప్‌లైన్ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం చెన్నూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీ గోడ, ఆసుపత్రిలోని వివిధ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులను వేగవంతం చేసి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను కూడా పరిశీలించారు. తరగతి గదులు, వంటశాలను తనిఖీ చేసిన ఆయన విద్యార్థులకు అందించే ఆహారం తయారీ సమయంలో వంట సిబ్బంది పరిశుభ్రత నిబంధనలు పాటించాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం, శుద్ధమైన తాగునీరు అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతుల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరయ్యే ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్‌తో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ, భూముల రీ సర్వే నిర్వహణ తీరును పరిశీలించారు.



ఎస్ఐఆర్ నోటీసుల జారీ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, బూత్ స్థాయి అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. భూముల రీ సర్వేలో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ, అటవీ భూములు, గ్రామాల హద్దుల నిర్ధారణను సమర్థవంతంగా చేపట్టాలని, రెవెన్యూ రికార్డులను సక్రమంగా సిద్ధం చేసి అవసరమైన సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కోటపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.. తహసిల్దార్ రాఘవేంద్ర, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డితో కలిసి ఎస్ఐఆర్, భూముల రీ సర్వే ప్రక్రియ నిర్వహణపై సమీక్షించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో నోటీసుల జారీ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, భూముల రీ సర్వేలో అధికారులు నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 23 డిమాండ్లపై సానుకూల ఫలితాలు.. కార్మికుల విజయం

### ఎస్ఆర్‌పీసీహెచ్‌పీలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో విజయోత్సవ గేట్ మీటింగ్

**మంచిర్యాల, 28, ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల, జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్‌పీసీహెచ్‌పీలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో విజయోత్సవ గేట్ మీటింగ్ నిర్వహించారు. కార్మికుల హక్కులు,సమస్యలపై ఏఐటీయూసీ--ఎస్‌సీడబ్ల్యూయూ యూనియన్ చేపట్టిన పోరాటంలో భాగంగా 23 డిమాండ్లపై సానుకూల ఫలితాలు సాధించడాన్ని కార్మికులు విజయంగా పేర్కొంటూ ఘనం గా సంబరాలు నిర్వహించారు.నిన్న ఏఐటీయూసీ--ఎస్‌సీడబ్ల్యూ యూ యూనియన్ ప్రతినిధులు, రీజినల్ లేబర్ కమిషనర్ (ఆర్ఎల్‌సీ) మధ్య జరిగిన చర్చల్లో కార్మికులకు సంబంధించిన 23 డిమాండ్లు, హక్కులపై సానుకూల ఫలితాలు సాధించామని యూనియన్ నాయకులు తెలిపారు. ఈ పరిణామం కార్మికుల ఐక్యత, సంఘటిత పోరాటానికి దక్కిన విజయమని అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఆర్‌పీసీహెచ్‌పీ వద్ద స్వీట్లు పంపిణీ చేసి, బాణాసంచా కాల్చి విజయోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి సీహెచ్‌పీ ఫిట్ సెక్రటరీ జిల్లాల రవి, అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు సాయిరాజ్, సల్ల తిరుపతి, జాయింట్ సెక్రటరీలు అశోక్ రెడ్డి, శ్రీనివాస్, జనరల్ షిఫ్ట్ ఇన్‌చార్జిలు కలమడుగు లచ్చయ్య, మంద ఓదెలు, షిఫ్ట్




ఇన్‌చార్జిలు జోగుల ప్రభాకర్, అంకం శ్రీనివాస్, జంగ నారాయణ, ఆకుల బుచ్చన్న, హుస్సేన్ నాయక్, బుర్ర శ్రీనివాస్, సాయి కృష్ణ, గూడ తిరుపతి పాల్గొన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల నాయకులు సత్యం, పర్వతాలు, పలువురు కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ, కార్మికుల హక్కుల పరిరక్షణ, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఏఐటీయూ సీ--ఎస్‌సీడబ్ల్యూయూ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి యాజమాన్యం, సంబంధిత అధికారులతో చర్చలు జరుపుతూ హక్కుల సాధనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్మికుల ఐక్యతతో భవిష్యత్తులో మరిన్ని సమస్యలను పరిష్కరించుకునేందుకు సమష్టిగా ముందుకు సాగుతామని నాయకులు తెలిపారు.

# భారతీయ సంస్కృతికి ఆధ్యాత్మిక శోభ

### ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపులో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

### "నేను నీకు రక్ష.. నువ్వు నాకు రక్ష.. మనమంతా దేశానికి రక్ష"






**మంచిర్యాల, 28, ఆగస్టు (ప్రజాజ్యోతి):** భారతీయ సంస్కృతి, సనాతన సంప్రదాయాలు, మానవతా విలువల పరిరక్షణే ధ్యేయంగా ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు నిర్వాహకులు బిజెపి సీనియర్ నేత గోనే శ్యాంసుందర్ రావు ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలను అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించారు. నిత్యం వాహనాల రద్దీతో బిజీగా ఉండే పెట్రోల్ బంక్ పౌర్ణమి రోజున ఆధ్యాత్మిక దివ్యత్వంతో అలరించింది. ఇంధనం కోసం వచ్చే వాహనదారులకు కేవలం పెట్రోల్ పోయడమే కాకుండా భారతీయ సనాతన ధర్మ ప్రాశస్త్యాన్ని, ఆధ్యాత్మికతను, కుటుంబ విలువలను, దేశభక్తి భావనను వివరించడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా గోనే శ్యాంసుందర్ రావు మాట్లాడుతూ అనాదిగా వస్తున్న రక్షాబంధన్ పండుగ తోబుట్టువుల అనురాగానికి, కుటుంబాల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. మానవాళికి సరైన జీవన మార్గాన్ని చూపించేందుకు శ్రీకృష్ణ పరమాత్ముడు భగవద్గీతను అందించారని, ప్రతి ఒక్కరూ గీతా మార్గంలో పయనించాలని ఆకాంక్షించారు. "నేను నీకు రక్ష.. నువ్వు నాకు రక్ష.. మనమిద్దరం ఈ దేశానికి రక్ష" అనే సందేశంతో పెట్రోల్ బంకులో పనిచేస్తున్న మహిళా సిబ్బంది వినియోగదారులకు రాఖీలు కట్టి సోదరభావాన్ని చాటారు. ఈ నినాదం వాహన దారుల్లో, వినియోగదారుల్లో దేశభక్తి భావనను ఉప్పొంగించింది. అదే విధంగా తల్లిదండ్రులే దైవ సమానులని పేర్కొంటూ, కంటికి రెప్పలా కాపాడిన కన్నవారిని గౌరవించడం, ఆదరించడం, పూజించడం నిజమైన భారతీయ ధర్మమని శ్యాంసుందర్ రావు గుర్తుచేశారు. తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలకు పంపడం భారతీయ కుటుంబ వ్యవస్థకు విరుద్ధమైన సంస్కృతికి నిదర్శనమని, కన్నవారిని చివరి వరకు ప్రేమతో, ఆప్యాయతతో చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు. ఆధ్యాత్మిక వాతావరణంలో పెట్రోల్ బంక్‌కు వచ్చిన ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మికత, దేశభక్తి, కుటుంబ విలువల పట్ల అవగాహన కల్పించడం అక్కడికి వచ్చిన వారిని విశేషంగా ఆకట్టుకుంది. భారతీయ సనాతన సంప్రదాయాలు, సంస్కృతి, మానవతా విలువలు, కుటుంబ బంధాలను భవిష్యత్ తరాలకు అందించాలనే ఉద్దేశంతో పెట్రోల్ పంపులో నిర్వహించిన ఈ వినూత్న రక్షాబంధన్ కార్యక్రమానికి వినియోగదారులు, ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. సంప్రదాయం, సంస్కృతి పరిరక్షణకు గోనే శ్యాంసుందర్ రావు చేస్తున్న కృషిని పలువురు అభినందించారు

# దేవదుర్గ బంగారం రాగి బ్లాక్‌లో ఖనిజ అన్వేషణ పనులను వేగవంతం చేయాలి

## హట్టి గోల్డ్ మైన్స్ సాంకేతిక అనుభవాన్ని వినియోగించుకోవాలి

## సింగరేణి అధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు



**మంచిర్యాల, 28, ఆగస్టు (ప్రజాజ్యోతి):** దేవదుర్గ బంగారం--రాగి ఖనిజ అన్వేషణ బ్లాక్‌లో అన్వేషణ పనులను వేగవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సింగరేణి అధికారులను ఆదేశించారు. సింగరేణి వేలంలో దక్కించుకున్న దేవదుర్గ బంగారం రాగి ఖనిజ అన్వేషణ బ్లాక్ హట్టి గోల్డ్ మైన్స్‌కు సమీపంలో ఉండటం గొప్ప అవకాశమని ఆయన అన్నారు. దేవదుర్గ ప్రాజెక్టులో హట్టి గోల్డ్ మైన్స్ సంస్థకు ఉన్న సాంకేతిక అనుభవాన్ని వినియోగించు కోవాలని సూచించారు. దేవదుర్గలోని ఖనిజ నిక్షేపాల పరిమాణం, నాణ్యతను నిర్ధారించేందుకు ఆధునిక సాంకేతిక పద్ధతులను ఉపయోగిస్తూ అన్వేషణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అన్వేషణలో ఆశాజనక ఫలితాలు వచ్చిన వెంటనే తదుపరి దశలో చేపట్టాల్సిన పనులు, ప్రాజెక్టు అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ఇప్పటి నుంచే ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని భట్టి విక్రమార్క సూచించారు. ప్రాజెక్టు పురోగతికి అవసరమైన చర్యలను సమన్వయంతో చేపట్టాలని అన్నారు.దేవదుర్గలో ఏర్పాటు చేయనున్న సింగరేణి సైట్ కార్యాలయాన్ని త్వరలో ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని సింగరేణి సీఎండీని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. అన్వేషణ పనులు నిర్దేశిత ప్రణాళిక ప్రకారం ముందుకు సాగేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ పర్యటనలో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్ పంకజ్ కులశ్రేష్ఠ, రాయచూరు జిల్లా పరిషత్ సభ్యులు అప్జద్, హట్టి గోల్డ్ మైన్స్ ఉన్నతాధికారులు అరుణవ ఘోష్, సఫీయుల్లా ఖాన్, విధాత్రి ఉపుంద, యెమ్మూరప్ప గౌడ, రిటైర్డ్ కల్నల్ దస్తగిరిసాహెబ్ దఫేదార్ పాల్గొన్నారు.

# మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసులు ఇవ్వాలి

## ఇంటింటికీ వెళ్లి వివరాలు పరిశీలించాలి: తహసీల్దార్ కవిత



**ఆసిఫాబాద్, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి)** మ్యాపింగ్ కాని, అనమలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు ఎలాంటి జాప్యం లేకుండా నోటీసులు అందించాలని వారికి తహసీల్దార్ కవిత బీఎల్ఓలను ఆదేశించారు. శుక్రవారం ఖమనా పంచాయతీ రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.బీఎల్ఓలు ఇంటింటికీ తిరిగి సంబంధిత ఓటర్లకు నోటీసులు అందించడంతో పాటు వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు, అవకతవకలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జీపీఓ దుర్గం రాజేశ్వర్, భువనేశ్వర్, బీఎల్ఓలు, బీఎల్ఏలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**నేరడిగొండ ఆగస్టు 28(ప్రజాజ్యోతి):** మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన శుభకార్యాల్లో బోథ్ నియోజకవర్గ శాసనసభ్యులు అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సుర్ధపూర్ గ్రామానికి చెందిన గణేష్, అలాగే గంభీర్ తాండ గ్రామానికి చెందిన పురాన్ ల నూతన గృహప్రవేశ మహోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన గృహాలను పరిశీలించిన ఎమ్మెల్యే, కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం గృహ యజమానులకు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే అభిమానులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సోదరభావానికి ప్రతీకగా రక్షాబంధన్

### సాలెగూడలో ఘనంగా వేడుకలు



**ఆసిఫాబాద్, ఆగస్టు 28** ప్రజా జ్యోతి మండలంలోని సాలెగూడలో రక్షాబంధన్ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ కుంరం వందన ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కే. అనిల్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల మంగ హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచులు, ఉపసర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు సుమారు 30 మందికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రక్షాబంధన్ సోదరభావం, ఆత్మీయతకు ప్రతీకగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. అనంతరం అనిల్‌కుమార్ ను శాలువాతో సత్కరించి స్వీట్లు తినిపించారు. సర్పంచ్ వందన, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల మంగలను సన్మానించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు పంచముఖ హనుమాన్ ఆలయంలో మాసోత్సవం



**ఖానాపూర్ ఆగస్టు 28 (ప్రజాజ్యోతి)** ఖానాపూర్ మండల కేంద్రంలోని కొమరం భీం చౌరస్తాలో గల శ్రీ పంచముఖ హనుమాన్ ఆలయంలోనేడు శనివారం ఆంజనేయ స్వామి జన్మ పూర్వాభాద్ర నక్షత్రం సందర్భంగా,ప్రతి నెల మాసోత్సవ కార్యక్రమం జరగనుంది ఇందులో భాగంగా స్వామి వారికి ఉదయం 9:00 గం “లకు గణపతి పూజ తరువాత 9:30 గం “లకు పంచామృత అభిషేకం అనంతరం విశేష అష్టోత్తర శతనామ అర్చనా కార్యక్రమం హనుమాన్ చాలీసా పారాయణం అనంతరం హారతి ,10:00గం” లకు ఆంజనేయ స్వామి వారి విశేష మూల మంత్ర హోమము నిర్వహించి తరువాత 11 గం” 30ని “ లకు నైవేద్యం, హారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ మధ్యాహ్నం 12: గంటలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుంది ఇట్టి కార్యక్రమం లో భక్తులు పాల్గొని ఆ పంచముఖ ఆంజనేయ స్వామి వారి అనుగ్రహ కృపా కటాక్షాలు పొందలని ఆలయ కమిటీ ప్రకటనలో తెలియజేశారు తెలియజేసారు ఈ కార్యక్రమంలో అర్చకులు తిరుమలగిరి నందకిషోర్ ఆచార్యులు వేద పండితులు హోమ కార్యక్రమాల్ని నిమ్మగడ్డ సందీప్ శర్మ నిర్వహిస్తారని ఆలయ కమిటీ అధ్యక్షులు అల్లాడి వెంకటేశ్వర్లు, తోట హనుమంతు తుమ్మనపల్లి లక్ష్మణ్ సింగ్ ప్రవీణ్ భవాని రాజేశ్వర్ జోగు రాజేశ్వర్ ఎడ్ల రాజేశ్వర్ లు తెలిపారు

# ఐటీఐ సమస్యల పరిష్కారానికి రూ.54.50 లక్షల నిధులు

## కాంపౌండ్ వాల్‌కు రూ.50 లక్షలు.. ఆర్ఓ ప్లాంట్‌కు రూ.4.50 లక్షలు

## మిగిలిన సమస్యలను సెప్టెంబర్ నెలాఖరులోగా పరిష్కరిస్తా- ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

**మంచిర్యాల, 28, ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల ప్రభుత్వ ఐటీఐలో గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న కాంపౌండ్ వాల్, తాగునీటి సమస్యల పరిష్కారానికి రూ.54.50 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు జిల్లా కలెక్టర్ పరిపాలనా అనుమతులకు సంబంధించిన ఉత్తర్వులను తాజాగా విడుదల చేశారు. స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రత్యేక చొరవతో ఈ నిధులు మంజూరు చేయించడంతో ప్రభుత్వ ఐటీఐలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం లభించనుంది. ప్రభుత్వ ఐటీఐలో సరైన రక్షణ గోడ లేకపోవడంతో గతంలో కళాశాల ఆవరణలో వరుసగా దొంగతనాలు జరిగాయి. రాత్రి సమయాల్లో అపరిచిత వ్యక్తులు కళాశాల ప్రాంగణంలోకి ప్రవేశించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న పరిస్థితులు కూడా ఉండేవి. దీంతో కళాశాల ఆస్తుల భద్రతపై యాజమాన్యం ఆందోళన చెందుతూ వచ్చింది. ఈ సమస్యలపై ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వరరావు పలుమార్లు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావును కలిసి కళాశాలలో నెలకొన్న పరిస్థితులను వివరించారు. సమస్యలను సానుకూలంగా పరిశీలించిన ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని రక్షణ గోడతో పాటు విద్యార్థులకు తాగునీటి సౌకర్యం




కల్పించేందుకు నిధులు మంజూరు చేయించారు. మంజూరైన నిధుల వివరాల ప్రకారం , మొత్తం రూ.54.50 లక్షల నిధుల్లో కళాశాల చుట్టూ భద్రతతో కూడిన కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.50 లక్షలు, విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటుకు రూ.4.50 లక్షలు కేటాయించారు. కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తయితే కళాశాల ఆస్తులకు భద్రత పెరగడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట పడుతుందని, ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటుతో విద్యార్థుల తాగునీటి సమస్య పరిష్కారమవుతుందని ఐటీఐ సిబ్బంది తెలిపారు.

**మిగిలిన సమస్యలపైనా హామీ**

ఇదే క్రమంలో కళాశాలలోని మరికొన్ని ప్రధాన సమస్యలను కూడా ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వరరావు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా విద్యార్థినులకు సరైన బాత్రూమ్ వసతి లేకపోవడం, వర్షపు నీటి పైపులు దెబ్బతినడంతో వర్షాకాలంలో నీరు కళాశాల లోపలికి వస్తుండటం, అప్రెంటిస్‌షిప్, జాబ్ మేళాలు నిర్వహించే సమయంలో విద్యార్థులు కూర్చోవడానికి కనీసం కుర్చీ లు కూడా అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలను వివరిం చారు. ఈ సమస్యలన్నింటినీ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఓపికగా విని, కళాశాల పరిస్థితులపై మరిన్ని వివరాలను తెలుసుకున్నారు. రాబోయే సెప్టెంబర్ నెలాఖరు నాటికి ఈ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని ఐటీఐ యాజమాన్యానికి హామీ ఇచ్చారు. కళాశాల సమస్యలపై స్పందించి రూ.54.50 లక్షల నిధులు మంజూరు చేయించడంతో పాటు, మిగిలిన సమస్యలను కూడా సెప్టెంబర్ నెలాఖరులోగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకు ప్రభుత్వ ఐటీఐ మంచిర్యాల ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వరరావు, ప్రొఫెసర్లు, ఇతర సిబ్బంది, ట్రైనీలు హృదయ పూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

# సోదర స్నేహానికి, ప్రేమానురాగాలకు దివ్య సంకేతం రక్షాబంధన్

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాఖీ కట్టిన ఆత్రం సుగుణక్క**

**మంత్రి సీతక్కతో ఆత్మీయంగా రక్షాబంధన్ వేడుకలు**

**వేం నరేందర్‌రెడ్డి, మధుయాష్కిగౌడ్‌లకు రక్షాబంధన్ శుభాకాంక్షలు**

**మహిళల భద్రత, సాధికారతే సమాజ వికాసానికి పునాది: ఆత్రం సుగుణక్క**





**ఆసిఫాబాద్ ఆగస్టు 28 ప్రజా జ్యోతి** భారతీయ సంస్కృతీ సంప్రదాయాలలో అత్యంత పవిత్రమైన రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆత్మీయత, సోదరభావం, పరస్పర గౌరవాలకు ప్రతీకగా నిలిచే వేడుకలను మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జి, కుమురం భీమ్ ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అత్యంత వైభవంగా, ఆత్మీయ వాతావరణంలో నిర్వహించారు. సమాజంలో ప్రేమానురాగాలు, సోదరభావం మరియు మహిళల పట్ల గౌరవభావం మరింత పెంపొందాలనే మహోన్నత సందేశాన్ని చాటుతూ పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ ప్రముఖులను కలిసి ఆమె రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాఖీ సమర్పణ:**

రాఖీ పౌర్ణమి వేడుకలలో భాగంగా హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నివాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని ఆత్రం సుగుణక్క మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి చేతికి పవిత్ర రక్షాబంధనాన్ని కట్టి, అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి హృదయపూర్వక రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసారు. ముఖ్యమంత్రి కూడా ఆమెకు ఆత్మీయంగా శుభాకాంక్షలు తెలుపుతూ, యోగక్షేమాలను ఆరా తీశారు. కొద్దిసేపు ఇరువురు నేతలు ఆత్మీయంగా సంభాషించుకున్నారు.

**?ప్రేమ, నమ్మకాలకు 'రాఖీ' ఒక రక్షణ కవచం:**

ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ --- "రాఖీ అనేది కేవలం ఒక నూలు దారం కాదు; అది సోదరసోదరీమణుల మధ్య ఉండే అపారమైన ప్రేమ, సడలని నమ్మకం, ఆప్యాయత మరియు పరస్పర రక్షణకు దివ్య సంకేతం. సొంత రక్తసంబంధీకుల మధ్యే కాకుండా, సోదరుడిగా భావించే ప్రతి ఒక్కరితో ఈ వేడుకను జరుపుకోవడం మన సంప్రదాయ ప్రత్యేకత. సమాజంలో ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగుతూ ఐక్యతను పెంపొందించాలి" అని ఆకాంక్షించారు. అలాగే రాష్ట్ర ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రతి ఇంట్లో ఆనందం, సంతోషాలు వెల్లివిరియాలని కోరుకున్నారు. మహిళల హక్కులు, భద్రతకు అండగా నిలవడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె పిలుపునిచ్చారు.

**మంత్రి సీతక్కతో ఆత్మీయ కలయిక:**

అనంతరం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క నివాసానికి వెళ్లిన సుగుణక్క, ఆమెతో కలిసి ప్రత్యేకంగా రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్నారు. నాయకురాళ్లిద్దరూ ఒకరికొకరు రాఖీలు కట్టుకుని తమ సోదరీమణుల అనుబంధాన్ని, ఆత్మీయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత, సమాజంలో మహిళల పాత్రను మరింత బలోపేతం చేయాల్సిన ఆవశ్యకతపై వారు సుదీర్ఘంగా చర్చించారు. మహిళలు ఒకరికొకరు తోడ్పాటునందిస్తూ ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు.

**ప్రముఖులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు:**

ఇదే క్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్లను ఆత్రం సుగుణక్క కలిసి రాఖీలు కట్టారు. పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఆమెను సదరు నాయకులు ఎంతో ఆప్యాయంగా పలకరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు అందజేశారు. రక్షాబంధన్ పండుగ కుటుంబ సంబంధాలనే కాకుండా సమాజంలోని అనుబంధాలను మరింత బలోపేతం చేస్తుందని, ప్రేమ మరియు పరస్పర సహకారమే సమాజ ప్రగతికి అసలైన పునాది అని సుగుణక్క కొనియాడారు. ఈ పండుగ తెచ్చిన చైతన్యం, స్ఫూర్తి అందరి జీవితాల్లో నిలవాలని ఆమె ఆకాంక్షించారు

# రాఖీ.. ఒక దారం కాదు.. పవిత్ర బంధానికి ప్రతీక

**ఆత్మీయతను.. అనుబంధాన్ని.. అన్నాచెల్లెళ్ల ప్రేమను కలిపే పవిత్ర బంధం**

**ఆపదలో అమ్మగా.. అవసరంలో అక్కగా.. కష్టాల్లో కన్న కూతురుగా తోబుట్టువుల అండ**

**సోదరుల ఇళ్లకు తరలివచ్చిన అక్కాచెల్లెళ్లు.. కానుకలతో ఆత్మీయంగా పలకరించిన అన్నదమ్ములు**

**మహిళల ఉచిత ప్రయాణంతో కిక్కిరిసిన ఆర్టీసీ బస్సులు.. కళకళలాడిన మంచిర్యాల మార్కెట్లు**

**మంచిర్యాల, 28, ఆగస్టు (ప్రజాజ్యోతి):** అన్నాచెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి వేడుకలు మంచిర్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరిగాయి. రాఖీ అంటే కేవలం చేతికి కట్టే ఒక దారం కాదని.. ఆత్మీయతను, అనుబంధాన్ని, అన్నాచెల్లెళ్ల ప్రేమను జీవితాంతం కలిపి ఉంచే పవిత్ర బంధమని పలువురు అభివర్ణించారు. రాఖీ పండుగ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రతి ఇంటా తోబుట్టువుల ఆప్యాయత, కుటుంబ సభ్యుల సందడి కనిపించింది. అక్కలు, చెల్లెళ్లు తోబుట్టువులు తమ సోదరుల ఇళ్లకు వెళ్లి సంప్రదాయబద్ధంగా రాఖీలు కట్టి, తిలకం దిద్ది, మిఠాయిలు తినిపించి సోదరుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. సోదరులు సైతం తమ అక్కాచెల్లెళ్లకు నగదు, చీరలు, వెండి, బంగారు ఆభరణాలు, ఇతర కానుకలు అందించి నిండు మనసుతో ఆశీర్వదించారు. అనంతరం కుటుంబ సభ్యులంతా కలిసి భోజనాలు చేసి పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఆపదలో అమ్మగా.. అవసరంలో అక్కగా.. తోబుట్టువు అంటే కేవలం రక్తసంబంధం మాత్రమే కాదని.. జీవితంలోని ప్రతి దశలో ఒకరికొకరు అండగా నిలిచే ఆత్మీయ బంధమని రాఖీ పండుగ మరోసారి చాటిచెప్పింది. ఆపదలో అమ్మగా.. అవసరంలో అక్కగా.. కష్టాల్లో కన్న కూతురుగా.. తోడుకు నీడగా.. చిక్కుల్లో చెల్లెలిగా.. అనునిత్యం అన్నయ్యకు అండగా నిలిచే ఆడబిడ్డగా తోబుట్టువు జీవితంలో ఎంతో ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉంటుందని పలువురు అన్నారు. అదేవిధంగా తమ్ముడికి తండ్రిగా.. అన్నగా.. స్నేహితుడిగా.. జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా అండగా నిలవాల్సిన బాధ్య త అన్నదమ్ములపై ఉంటుందని అన్నారు. ఆడబిడ్డగా పుట్టిన తోబుట్టు వుకు అవసరమైన సమయంలో అన్నగా అండగా నిలవాల్సిన బాధ్యతను మరచిపోతే తన పుట్టుకకు అర్థమే లేదనే భావనను రాఖీ పండుగ గుర్తుచేస్తుందని పలువురు అన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా కట్టుకున్న వాడికి సర్దిచెప్పుకుంటూ కుటుంబ బంధాలను కాపాడు కుంటూనే పుట్టింటి తోబుట్టువులకు అవసరమైనప్పుడు అండగా నిలిచే ఆడబిడ్డల ప్రేమ, ఆప్యాయతకు రాఖీ పౌర్ణమి ప్రతీకగా నిలిచింది.

**రాఖీలతో కళకళలాడిన మార్కెట్లు**

రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని మంచిర్యాల పట్టణంలోని కూరగాయల మార్కెట్, శ్రీనివాస టాకీస్ మార్కెట్, హమాలివాడ, పాత మంచిర్యాల తదితర ప్రాంతాల్లో రాఖీల విక్రయాలు జోరుగా సాగాయి. చిన్న, పెద్ద వ్యాపారులు వివిధ రకాల రంగులు, డిజైన్లు, ఆకర్షణీయమైన రాఖీలను ప్రత్యేకంగా విక్రయానికి ఉంచారు. మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో మార్కెట్లకు చేరుకుని తమ సోదరులకు నచ్చే రాఖీలను కొనుగోలు చేశారు. సోదరులకు మాత్రమే కాకుండా వదినలు, మరదళ్లు, తల్లిదండ్రులు, ఇతర ఆత్మీయులకు కూడా రాఖీలు కొనుగోలు చేసి కట్టడంతో మార్కెట్లు కొనుగోలుదారులతో కిక్కిరిశాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు మార్కెట్ ప్రాంతాలు రాఖీల సందడితో కళకళలాడాయి.

**మహిళల ఉచిత ప్రయాణంతో కిక్కిరిసిన బస్సులు**

రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం ఎంతో ఉపయోగపడింది. సోదరులకు రాఖీలు కట్టేందుకు మంచిర్యాల జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా దూర ప్రాంతాల నుంచి కూడా మహిళలు పెద్ద సంఖ్యలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. చెన్నూరు, మంచిర్యాల, బెల్లంపల్లి, మందమర్రి, గోదావరిఖని ప్రాంతాలతో పాటు హైదరాబాద్ తదితర దూర ప్రాంతాల నుంచి మహిళలు బస్సుల్లో ప్రయాణించి తమ సోదరుల ఇళ్లకు చేరుకున్నారు. రాఖీలు కట్టి సోదరుల ఆశీర్వాదాలు తీసుకుని, వారు అందించిన కానుకలను స్వీకరించిన అనంతరం తిరిగి తమ స్వస్థలాలకు బయలుదేరారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా బస్టాండ్లు, ఆర్టీసీ బస్సులు మహిళా ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. కుటుంబ సభ్యులను కలుసుకునే ఆనందంతో మహిళలు ఉత్సాహంగా ప్రయాణించగా, బస్టాండ్లలో కూడా పండుగ వాతావరణం కనిపించింది. తరతరాలకు నిలిచే అనుబంధం. రాఖీ కేవలం ఒక దారం కాదు.. ఆత్మీయతను, అనుబంధాన్ని, అన్నాచెల్లెళ్ల





ప్రేమను కలిపే పవిత్ర బంధం. కాలం మారినా, జీవన విధానాలు మారినా తోబుట్టువుల మధ్య ప్రేమ మాత్రం ఎప్పటికీ చెరిగిపోనిదని రాఖీ పౌర్ణమి మరోసారి చాటిచెప్పింది. దూర ప్రాంతాల్లో ఉద్యోగాలు, ఉపాధి, కుటుంబ బాధ్యతలతో ఉంటున్న తోబుట్టువులు సైతం రాఖీ పండుగ కోసం ఒక్కరోజైనా తమ సోదరుల వద్దకు చేరుకుని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. రాఖీ కడుతున్న సమయంలో అన్నాచెల్లెళ్ల కళ్లలో కనిపించిన ఆనందం, ఆప్యాయత కుటుంబ బంధాల విలువను తెలియజేసింది. సోదరీమణులు తమ సోదరుల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను ఆకాంక్షిస్తూ రాఖీలు కట్టగా.. సోదరులు "నీకు నేనున్నాను.. నీ కష్టాల్లో నీకు అండగా నిలుస్తాను" అంటూ భరోసా ఇచ్చారు. కానుకల కంటే ఆప్యాయతే ముఖ్యమని చాటుతూ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఇలా రాఖీ పౌర్ణమి సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో కుటుంబ బంధాలు, అన్నాచెల్లెళ్ల ఆప్యాయత, పండుగ సందడి, మార్కెట్ల కళకళ, ఆర్టీసీ బస్సుల రద్దీతో పండుగ వాతావరణం నెలకొంది. ప్రేమకు ప్రతీకగా, బాధ్యతకు గుర్తుగా, జీవితాంతం తోడుగా నిలిచే తోబుట్టువుల పవిత్ర బంధాన్ని గుర్తుచేస్తూ రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా ముగిశాయి.

# వికలాంగుల పెన్షన్లు పెంచాలి

**ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి**

**ఆసిఫాబాద్, ఆగస్టు 28 ప్రజాజ్యోతి** వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు పెన్షన్లు పెంచి ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇస్లాంబిన్ హసన్ డిమాండ్ చేశారు. శుక్రవారం సమితి 19వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్‌రామ్ చౌక్‌లో జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఇస్లాంబిన్ హసన్ మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలతో 2007లో వికలాంగుల హక్కుల పోరాట సమితిని ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. అప్పట్లో వికలాంగులకు నెలకు కేవలం రూ.200 పెన్షన్ అందేదన్నారు. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటాల ఫలితంగా ప్రస్తుతం వికలాంగులకు రూ.4,016, వృద్ధులు, వితంతువులకు రూ.2,016 పెన్షన్ అందుతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వికలాంగులకు రూ.6,000, వృద్ధులు, వితంతువులకు రూ.4,000 పెన్షన్ అందిస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. అయితే ఇప్పటి వరకు పెన్షన్లను పెంచకపోవడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇకనైనా స్పందించి ఇచ్చిన హామీ మేరకు చేయూత పెన్షన్లను పెంచి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమితి నాయకులు భూరం శ్రీనివాస్, కుటికల రాజయ్య, మనోహర్, సోమయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు మాటూరి జయరాజ్, కాంపల్లి రాజాలింగు తదితరులు పాల్గొన్నారు.



# ఏఐటీయూసీ ఒత్తిడికి తలొగ్గిన సింగరేణి యాజమాన్యం

## పెర్క్స్‌పై ఇన్‌కమ్‌ట్యాక్స్ నుంచి సొంత ఇంటి పథకం వరకు పలు కీలక డిమాండ్లపై అగ్రిమెంట్లు

## కార్మికుల హక్కుల కోసం పోరాటానికి చారిత్రాత్మక విజయం ఆర్‌కే 7 గని వద్ద గేట్ మీటింగ్‌లో ఏఐటీయూసీ నేతలు

**మంచిర్యాల, 28, ఆగస్టు (ప్రజాజ్యోతి):** సింగరేణి కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రత కోసం గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ చేపట్టిన నిరంతర పోరాటానికి మరో కీలక విజయం లభించిందని ఏఐటీయూసీ నాయకులు పేర్కొన్నారు. కార్మికుల పలు ప్రధాన డిమాండ్లపై సింగరేణి యాజమాన్యం సానుకూలంగా స్పందించి అగ్రిమెంట్లకు అంగీకరించిందని తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ సాధించిన విజయాలను కార్మికులకు వివరించేందుకు శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్‌కే--7 గనిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ.. సింగరేణి కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం జూన్ 8న ఏఐటీయూసీ ఇచ్చిన సమ్మె నోటీసుపై యాజమాన్యంతో ఆర్ఎల్‌సీ సమక్షంలో పలుమార్లు చర్చలు జరిగాయని తెలిపారు. ఏఐటీయూసీ నిరంతర ఒత్తిడి, పోరాటం ఫలితంగా గురువారం జరిగిన కీలక చర్చల్లో సింగరేణి యాజమాన్యం కార్మికుల పలు ప్రధాన డిమాండ్లపై సానుకూలంగా స్పందించి అనేక అంశాలపై అగ్రిమెంట్లకు అంగీకరించిందని పేర్కొన్నారు. కార్మికులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చే విధంగా పెర్క్స్‌పై విధించే ఇన్‌కమ్‌ట్యాక్స్‌ను యాజమాన్యమే భరించేలా అగ్రిమెంట్ జరిగిందని, సర్వీసులో సహజ మరణం పొందిన కార్మికుడి కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థిక సహాయం, కార్మికుల వైద్య సమస్యల పరిష్కారానికి ప్రతి నెల మెడికల్ బోర్డు నిర్వహణ, 2025--26 వాస్తవ లాభాల ప్రకటన, ట్రాన్స్‌ఫర్లలో ఉన్న మూడేళ్ల నిబంధనలో మార్పు, అర్హులైన సీనియర్ మైనింగ్ స్టాఫ్‌కు ప్రమోషన్లు వంటి కీలక అంశాలపై యాజమాన్యం అంగీకారం తెలిపిందన్నారు. అదేవిధంగా హైదరాబాద్‌లో సింగరేణి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు, సుమారు 22 సంవత్సరాలుగా మారని మెడికల్ అటెండెన్స్ నిబంధనల్లో మార్పులు, సింగరేణి విద్యాసంస్థల్లో సీబీఎస్ఈ సిలబస్ అమలు, కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ వైద్య సదుపాయం, డిపెండెంట్ ఉద్యోగాల పెండింగ్ కేసుల పరిష్కారం, ఖాళీ పోస్టుల భర్తీ, క్యాడర్ స్కీమ్ సమస్యల పరిష్కారం, మెడికల్ ఫిట్ అయిన 149 మంది డిపెండెంట్లకు ఆఫీస్ ఆర్డర్లు జారీ వంటి పలు డిమాండ్లపై కూడా అగ్రిమెంట్లు జరిగాయని నాయకులు తెలిపారు. కార్మికుల దీర్ఘకాలిక డిమాండ్ అయిన సొంత ఇంటి పథకం అమలుపై ప్రభుత్వంతో చర్చించి తగిన నిర్ణయం తీసుకునేందుకు యాజమాన్యం అంగీకరించిందని పేర్కొన్నారు. ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లో అమలవుతున్న విధానాలను పరిశీలించి సింగరేణి కార్మికులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసిందన్నారు. అలాగే గనుల్లో కార్మికుల భద్రతకు అవసరమైన సేఫ్టీ మెటీరియల్‌ను సకాలంలో అందుబాటులో ఉంచడం, మైనింగ్ స్టాఫ్‌కు అర్హతలకు అనుగుణంగా సూటబుల్ సర్ఫేస్ ఉద్యోగాలు కల్పించడం, డిస్మిస్ కార్మికుల పెండింగ్ కేసులను హెచ్‌పీసీ కమిటీ ద్వారా పరిష్కరించడం, ఉద్యోగులకు ఈవెనింగ్ కాలేజీల కోసం ఎన్ఓసీలు, మందమర్రి--క్యాతన్‌పల్లి పరిధిలో 9 శాతం హెచ్ఆర్ఏ తదితర డిమాండ్లపై కూడా చర్చలు జరిపి అగ్రిమెంట్లు సాధించినట్లు తెలిపారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి రాజకీయ జోక్యం అడ్డంకిగా మారకుండా సంస్థ పరిపాలనలో రాజకీయ జోక్యాన్ని తగ్గించాలని ఏఐటీయూసీ నాయకులు ప్రభుత్వం, యాజమాన్యాన్ని కోరారు. సింగరేణి సంస్థ కార్మికుల త్యాగాలతో నిర్మితమైన ప్రభుత్వ రంగ సంస్థ అని, సంస్థ భవిష్యత్తును కాపాడేందుకు దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుల సంక్షేమంతో పాటు సంస్థ ఆర్థిక బలోపేతానికి కొత్త గనుల అభివృద్ధి అత్యంత అవసరమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం సమన్వయంతో కొత్త బొగ్గు గనులు సింగరేణికే దక్కేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బొగ్గు బ్లాకుల వేలంలో సింగరేణి సంస్థ చురుకుగా పాల్గొని బొగ్గు బ్లాకులు సింగరేణికే దక్కేలా అన్ని విధాలా కృషి చేయాలని కోరారు. కొత్త గనులు రాకపోతే భవిష్యత్తులో సింగరేణి ఉత్పత్తి, ఉపాధి అవకాశాలు, కార్మికుల భవిష్యత్ ప్రయోజనాలపై ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందువల్ల ఇప్పటి నుంచే భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని కొత్త బొగ్గు బ్లాకులను సింగరేణి సొంతం చేసుకునేలా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. సింగరేణి భవిష్యత్తును కాపాడటం అంటే వేలాది మంది కార్మికుల



భవిష్యత్తును కాపాడటమేనని, సంస్థను బలోపేతం చేయడానికి కొత్త గనులు, కొత్త ఉపాధి అవకాశాలు, కార్మిక సంక్షేమ చర్యలు, రాజకీయ జోక్యం తగ్గింపు వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఏఐటీయూసీ ఇచ్చిన సమ్మె నోటీసు, ఆర్ఎల్‌సీ సమక్షంలో జరిగిన చర్చలు, యాజమాన్యంపై కొనసాగించిన నిరంతర ఒత్తిడి ఫలితంగానే పలు కీలక అంశాలపై అంగీకారాలు సాధ్యమయ్యాయని నాయకులు తెలిపారు. పెర్క్స్‌పై ఇన్‌కమ్‌ట్యాక్స్, సొంత ఇంటి పథకం, రూ.20 లక్షల ఆర్థిక సహాయం, మెడికల్ బోర్డు, వాస్తవ లాభాల ప్రకటన, ట్రాన్స్‌ఫర్ నిబంధనల్లో మార్పు, ప్రమోషన్లు, వైద్య సదుపాయాలు, డిపెండెంట్ ఉద్యోగాలు, ఖాళీ పోస్టుల భర్తీ తదితర కీలక డిమాండ్లపై జరిగిన అగ్రిమెంట్లు కార్మికుల పోరాటానికి లభించిన విజయాలని పేర్కొన్నారు. ఆర్‌కే--7 గేట్ మీటింగ్‌లో కార్మికులు ఏఐటీయూసీ సాధించిన విజయాలను స్వాగతిస్తూ భవిష్యత్తులో కూడా కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రత కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీలు కందికట్ల వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, వైస్ ప్రెసిడెంట్ కొట్టే కిషన్ రావు, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ మోత్కూరి కొమురయ్య, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, మైనింగ్ స్టాఫ్ నాయకులు వంగరి రాజేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, ఫిట్ సెక్రెటరీలు సారయ్య, మోతే లచ్చన్న, నర్సింగరావు, అధికార ప్రతినిధి రాజ్ కుమార్, అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ సామిని సదానందం, నాయకులు శంకర్, యాదగిరి, పవన్, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ లో బ్యాంకర్ల సమావేశం

# విద్యార్థులకు ఉపకార వేతనాలకు అకౌంట్లు సులభం

**ఖానాపూర్, ఆగస్టు 28 ( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం 2026-27 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి సంబంధించి ఉమ్మడి మండల స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. దీంతో వివిధ పథకాలకు చెందిన విద్యార్థుల ఉపకార వేతనాలు కోసం అకౌంట్లు సులభమవుతాయని అన్నారు ఈ సమావేశంలో రైతు రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డుల పునరుద్ధరణ, స్వయం సహాయక సంఘాల బ్యాంక్ అనుసంధానం, ఇతర సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై సుదీర్ఘంగా సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం, ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ప్రాసెస్ పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం, ముద్రా, ప్రధానమంత్రి వీధి వ్యాపారుల ఆత్మనిర్భర్ నిధి పథకాల అమలు, వాటికి సంబంధించిన సాంకేతిక మద్దతు విధానాలను బ్యాంకర్లకు, వివిధ శాఖల అధికారులకు సమగ్రంగా వివరించారు. విద్యార్థులకు ప్రభుత్వం నుంచి అందే ఉపకార వేతనాలు సకాలంలో ఖాతాల్లో జమ అయ్యేలా చూసేందుకు బ్యాంక్ ఖాతాల ప్రారంభ ప్రక్రియను వేగవంతం చేయాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు




కలగకుండా సుమారు రెండు వేల కొత్త బ్యాంక్ ఖాతాలను త్వరితగతిన ప్రారంభించాలని అధికారులు, బ్యాంక్ మేనేజర్లకు సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బాసర పోలీస్ స్టేషన్‌లో ఘనంగా రాఖీ వేడుకలు



**బాసర, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి)** బాసర మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో రాఖీ పండుగ వేడుకలను పోలీసులు ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు స్టేషన్ హౌస్ ఆఫీసర్ దీపక్ ఆధ్వర్యంలో సిబ్బంది రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న మహిళా సిబ్బంది సీఐ దీపక్‌కు రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది రాఖీ వేడుకల్లో పాల్గొన్నారు.

## ఏఐటియుసి రాష్ట్ర 4వ మ హాసభలను విజయవంతం చేయండి

జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్రా దేవెందర్

గోడ పత్రుల విడుదల




**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 28, (ప్రజా జ్యోతి)** ఏఐటీయూసీ 4 వ రాష్ట్ర మహాసభలను ప్రతీ ఒక్క రూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్రా దేవెందర్ కోరారు. శుక్రవారం ఏఐటీయూసీ ఇంద్రవెల్లి మండల ఇన్‌చార్జి ఎస్.కె. ఉస్మాన్ ఆధ్వర్యంలో ఇంద్రవెల్లి మండల కేం ద్రంలోని కొమురం భీం విగ్రహం వద్ద ఏఐటీయూసీ రాష్ట్ర 4వ మహాసభల గోడ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ఏఐ టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ,వచ్చే నెల సెప్టెంబర్ 6, 7, 8 తేదీల్లో కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర 4వ మహాస భలకు ఇంద్రవెల్లి మండలం నుంచి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలు ఎంతో ప్రత్యేకమైనవని ఆయన అన్నారు. కేంద్రంలోని బీ జేపీ, మోదీ ప్రభుత్వం పెట్టు బడిదారులు, కార్పొరేట్ య జమానుల ఆస్తులను పెం చేందుకు కుట్రలు చేస్తూ, కా ర్మికులు 100 సంవత్సరా లకు పైగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టా లను కుదించి నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకువచ్చిందని విమర్శించారు. ఈ లేబర్ కోడ్‌ల ద్వారా కార్మికుల హక్కులను కాలరాస్తూ, వారిని బానిస యుగంలోకి తీసుకెళ్లే కుట్రలు జరుగుతు న్నాయని ఆరోపించారు. కార్మికులు అప్రమత్తమై, కరీంనగర్‌లో జరిగే ఏఐటయుసి రాష్ట్ర 4వ మహా సభలకు ఆదిలాబాద్ జిల్లాలోని అన్ని మండలాల నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో అన్నిరంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయడంతో పాటు, కార్మికులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలపై చర్చించి తీ ర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. కార్మికుల హక్కుల సాధనకోసం మిలిటెంట్ పోరాటాలకు సిద్ధం కానున్నామని ఆయనపే ర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బివొసి మండల కార్యదర్శి కె. నగే ష్, పి. రమేష్, ఎం. భీంరావు, ఎస్. జైతు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రక్షాబంధన్ పండు గను పురస్కరించు కొని కౌటాల వాహిని స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రైవేట్ పాఠశాలలో స్కూల్ ప్రిన్సిపాల్ (కరస్పాండెంట్) మారుతి,శిరీష అధ్యక్షతన రాఖీ పండగ వేడుకలు

### రాఖీలు కట్టుకొని అన్నాచెల్లెళ్ల ప్రేమ అనుబంధాన్ని చాటుకున్న విద్యార్థులు:

### భారతీయ సంస్కృతిలో రాఖీ పండుగకు ఉన్న ప్రత్యేకత పై ప్రజలకు అవగాహన కల్పించిన పాఠశాల యజమాన్యం శిరీష:

### విద్యార్థులకు సామాజిక బాధ్యత,కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నాం. రక్షాబంధన్ విశిష్టతను వివరించిన ఉపాధ్యాయులు:



**ఆగస్టు 28,సిర్పూర్(టి) కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)నియోజకవర్గం లోని కౌటాల మండల కేంద్రంలోని వాహిని ప్రైవేటు పాఠశాల యజమాన్యం ప్రిన్సిపాల్ (కరస్పాండెంట్) దుర్గం మారుతి, శిరీష ఆధ్వర్యంలో గురువారం రక్షాబంధన్ పండుగను పురస్కరించుకొని అట్టి సందర్భంలో ముందస్తుగా పాఠశాల విద్యార్థులతో కలిసి రాఖీ పౌర్ణమి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, ఒకరికొకరు రాఖీలు కట్టుకుని అన్నాచెల్లెళ్ల ప్రేమానుబంధాన్ని చాటుకున్నారు. విద్యార్థులకు రక్షాబంధన్ పండుగ ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు వివరించారు. రాఖీ కేవలం ఒక దారం మాత్రమే కాదని, ప్రేమ, నమ్మకం, ఆప్యాయత, పరస్పర గౌరవం అదేవిధంగా రక్షణకు ప్రతీక అని తెలిపారు. కుటుంబ బంధాలను గౌరవిస్తూ, ప్రతి ఒక్కరితో ప్రేమగా, ఆప్యాయంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల కార్యక్రమంతో పాటు కౌటాల బస్టాండ్ ప్రాంతంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు రక్షాబంధన్ పండుగ విశిష్టతను ప్రజలకు వివరిస్తూ, భారతీయ సంస్కృతిలో రాఖీ పండుగకు ఉన్న ప్రత్యేకతను తెలియజేశారు. అనంతరం అక్కడి ప్రజలకు విద్యార్థులు రాఖీలు కట్టి, స్వీట్లు పంచుకుని రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, సోదరభావం, ప్రేమ, మానవీయ విలువలు మరియు మన సంస్కృతి పట్ల గౌరవం పెంపొందించ డమేలక్ష్యమని పాఠశాల యాజమాన్యం శిరీష తెలిపారు. ఈ సందర్భంలో శిరీష మాట్లాడుతూ, రక్షాబంధన్ భారతీయ సంస్కృతిలో ఎంతో గొప్ప ప్రాధాన్యత కలిగిన పండుగ అని అన్నారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉన్న ప్రేమ, నమ్మ కం, ఆప్యాయతను గుర్తుచేసే పవిత్రమైన పండుగగా రక్షాబంధన్‌ను జరుపుకుంటామని తెలిపారు. ప్రస్తుత కాలంలో పిల్లలు చదువుతో పాటు కుటుంబ విలువలు, సంస్కృతి, సంప్రదాయాలు అదేవిధంగా మానవీయ సంబంధాల ప్రాముఖ్యతకూడా తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే విద్యార్థులను ఇలాంటి సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు బస్టాండ్ ప్రాంతంలో ప్రజలకు రాఖీలు కట్టి, స్వీట్లు పంచడం ద్వారా విద్యార్థులు ప్రేమ, సోదరభావం, ఐక్యత మానవీయత అనే మంచి సందేశాన్ని సమాజానికి అందించారని శిరీష పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సమాజం పట్ల బాధ్యత పెంపొందుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి. మారుతి, శిరీష, సౌమ్య, చైతన్ కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘన్‌పూర్‌లో ఘనంగా అన్నాభావూ సాఠే జయంతి ఉత్సవాలు



**సోనాల ఆగస్టు 28 ( ప్రజాజ్యోతి ):**సోనాల మండలం ఘన్‌పూర్ లో అన్నాభావూ సాఠే జయంతి ఉత్సవాలను శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అన్నాభావూ సాఠే చిత్రపటానికి పలువురు నాయకులు, స్థానిక ప్రజలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక సర్పంచ్ మడావి రమాదేవి, నాయకులు భగవాన్ దాస్ మాట్లాడుతూ.. సమాజంలోని అసమానతలు, పేదరికం, దళితులు మరియు శ్రామిక వర్గాల సమస్యలపై అన్నాభావూ సాఠే తన రచనల ద్వారా బలమైన చైతన్యాన్ని రగిలించారని కొనియాడారు. ఆయన రాసిన సాహిత్యం, నవలలు సమాజంలో ఎంతోమందికి ప్రేరణగా నిలిచాయని పేర్కొన్నారు. అన్నాభావూ సాఠే ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని, ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు రాఖీ పండగ శుభాకాంక్షలు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 28, (ప్రజా జ్యోతి )** రాఖీ పండగ (రక్షాబంధన్) సందర్భంగా జిల్లా ప్రజలంద రికీ జిల్లా కలెక్టర్ రాజర్షి షా హృదయపూర్వక శుభాకాం క్షలు తెలిపారు. అన్నాచెల్లె ళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయ తకు ప్రతీకగా నిలిచే రక్షా బంధన్‌ను ప్రతి ఒక్కరూ ఆ నందోత్సాహాలతో జరుపు కోవాలని కలెక్టర్ ఆకాంక్షిం చారు. మహిళలకు రక్షణ, గౌరవం కల్పించాలనే బా ధ్యతను ఈ పండుగ గుర్తు చేస్తుందని తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి పండుగను సంతోషంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, సిరిసంపదలు వెల్లివిరి యాలని ఆకాంక్షిస్తూ మరోసారి జిల్లా ప్రజలందరికీ రా ఖీ పండగ శుభాకాంక్షలు తె లిపారు.

# ఘనంగా ఎమ్మెల్యే రామరావ్ పటేల్ జన్మదిన వేడుకలు







**అభిమానుల మెగా రక్తదాన శిబిరం**

**పరిసర గ్రామాల నుండి పెద్ద మొత్తంలో తరలివచ్చిన ప్రజలు**

**ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే**

**ఎమ్మెల్యే కు తులభారం వేసిన అభిమానులు**

**బాసర ఆగస్టు 28 (ప్రజాజ్యోతి)** బైంసా పట్టణంతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఎమ్మెల్యే రామరావ్ పటేల్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు ఉదయం నుండి ఆయన నివాసమైన ఎస్ ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీ జనసంద్రమైంది. ఉదయం వేళ బాసర ఆలయ ఇ. వో తో పాటు ఆలయ అర్చకులు ఎమ్మెల్యే నివాసానికి చేరుకొని ఆశీర్వచనాన్ని అందజేశారు.. ఉదయం నుండి రాత్రి వరకు ఎమ్మెల్యే నివాసానికి అన్ని మండలాలోని గ్రామ ల నుండి కార్యకర్తలు, నాయకులు పెద్ద మొత్తం లో తరలి వచ్చి శుభాకాంక్షలు తెలిపారు.. ఎమ్మెల్యేకు అభిమానుల తులాభారం ఎమ్మెల్యే రామరావ్ పటేల్ జన్మదినోత్సవం సందర్భంగా అభిమానులు లడ్డుతో తులాభారం వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అభిమానుల మెగా రక్తదాన శిబిరం జన్మదినోత్సవం వేళ అభిమానులు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో 40 మందికి పైగా రక్తదానం చేశారు. ఉదయం వేళ రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ ప్రారంభించారు. ఆశ్రమం పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే జన్మదినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే రామరావ్ పటేల్ ఆశ్రమ పాఠశాలలో బాలికలతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారులు కేక్ కట్ చేసి, రాఖీలు కట్టి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలకు రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. త్వరలో టెండర్ ప్రక్రియ ప్రారంభమై పనులు ప్రారంభమవుతాయన్నారు. పురుషోత్తం మహారాజ్ గారి కీర్తన ప్రవచనం జన్మదినోత్సవం వేళ ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీ పురుషోత్తమ్ మహారాజ్ కీర్తన ప్రవచనం ఉండడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా తన ప్రవచనాన్ని కీర్తన రూపంలో అందించారు. అశేష జన వాహిని తరలిరావడంతో జన్మదిన ఉత్సవం పండుగలా సాగింది.

## మహాత్మా గాంధీ,ఇందిరమ్మల గ్రామ్ స్వరాజ్, గరీబీ హటావ్ కల నేరవేరుస్తున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం

**కోలం గూడాలో 73 పివిటిజి మోడల్ ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన డీసీసీ అధ్యక్షు లు డా. నరేష్ జాదవ్**



**గుడిహత్నూర్, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి )** జాతిపిత మహాత్మా గాంధీ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ల కళ గ్రామ స్వరాజ్, గరీబీ హటావో ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నెరవే రుస్తుందని డిసిసి అధ్యక్షుడు నరేష్ జాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చే పట్టిన పివిటిజి మోడల్ ఇం దిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల ను ఆదిలాబాద్ డీసీసీఅధ్య క్షులు డా. నరేష్ జాదవ్ శుక్ర వారం పరిశీలించారు. గుడి హత్నూర్ మండలం మచ్చా పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కోలం గూడా గ్రామం లో 73 పివిటిజి మోడల్ ఇందిరమ్మ ఇళ్లను డా. నరేష్ జాదవ్ పరిశీలించారు. గ్రామంలోని ప్రతి వీధిలో తిరు గుతూ ఒక్కో ఇంటిని స్వయంగా పరిశీలించి, లబ్ధి దారులతో మాట్లాడి ఇళ్ల నిర్మాణ పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలు, వారిఅవసరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత ఏఈ, అధికారులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడి ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. సంబంధిత కాంట్రాక్టర్‌తో కూడా మాట్లాడి పనుల్లో జాప్యం లేకుండా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత సమ యంలో నిర్మాణాలను పూర్తి చేయాలని కోరారు. అలాగే కోలం గూడా గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ స్తంభాల ఏర్పాటు వంటి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. గ్రామస్తుల సమస్యలను తెలుసు కునేందుకు డా. నరేష్ జాదవ్ స్వయంగా ఇంటింటికీ వెళ్లి వారితో మాట్లాడటం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

**సాంప్రదాయ సంస్కృతి ప్ర తిబింబించేలా రాఖీ కట్టి శుభా కాంక్షలు తెలిపిన కోలం గూడా గ్రామఆడపడుచులు**

రక్షాబంధన్ పర్వదినం సం దర్భంగా తమ గ్రామానికి వచ్చిన డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ కి కోలాం గూడా గ్రామానికి చెందిన ఆ డపడుచులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వారిని ఆప్యాయంగా పలకరించి, రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. డా. నరేష్ జాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు, గిరిజనులు, ముఖ్యంగా అత్యంత వెనుకబడిన గిరిజన కుటుంబాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని,పివిటిజి కుటుంబాలకు మోడల్ ఇందిరమ్మ ఇళ్లను అందించడం ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అని, కోలం గూడాలో మంజూరైన 73 ఇళ్ల నిర్మాణ ప నులను త్వరితగతిన పూర్తి చేసి ప్రతి అర్హత కుటుంబాని కి సొంత ఇంటి కలను సాకారం చేయ డానికి కృషిచేస్తాం అన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ స్తంభాలు తదితర మౌలిక వసతుల సమస్యలను సంబంధిత అధి కారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు ప్రజలకు అందుబా టులో ఉంటూ వారి సమస్యలను స్వయంగా తెలుసుకుని పరి ష్కారానికి కృషి చేయడమే మాలక్ష్యం అని అన్నారు. రక్షాబంధన్ సందర్భంగా కోలాంగూడా ఆడపడుచులు చూపిన ఆప్యాయత, అభిమానాన్ని ఎప్పటికీ మరువ లేను" అని డా. నరేష్ జాద వ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడసం దౌలత్‌రావు, డీసీసీ జనరల్ సెక్రటరీ కరు ణాకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వాగ్మారె విశ్వాం బర్, గుడీ హత్నూర్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు అంకత్ రవి, కొలారి మాజీ సర్పంచ్ బాలాజీ పటేల్, గురుజా మాజీ ఎంపీటీసీ జై రాం, కారాడ్ బహ్మానంద్, గణేష్ గౌడ్, ఆడే జైపాల్, రాథోడ్ రమేష్, శ్రీధర్, ముండే రవీంద్రనాథ్, దుబ్బాక నరేష్,రహీం, విష్ణు, రాజు, సత్యనారాయణ, దేవ్ రావు, నారాయణ, సురేష్, మ డావి నరేష్, ఆత్రం జంగు, మడావి జంగు, ఆత్రం ఆనంద్ రావు, సీడాం అయ్యు, టేకం అయ్యు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మేడిగూడ ఆశ్రమ పాఠశాలలో ఘణంగారాఖీ పండుగ





**ఇచ్చోడ, ఆగష్టు 28, (ప్రజా జ్యోతి )** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం మేడి గూడ ఆశ్ర మ బాళికల పాటశాల లో తొలిసారిగా రాఖీ పౌర్ణమి సందర్బంగా విద్యార్థినీలు, పాటశాల సిబ్బంది శుక్రవారం రాఖీ పండుగను ఘనంగా జరుపు కున్నారు. ఇచ్చోడ మండలం మేడి గూడ ఆశ్రమ పాఠశాల హెచ్ ఎం కాత్లే గంగారం, డిప్యుటీ వార్డన్ ఆత్రం పద్మ ఆధ్వర్యంలో విద్యార్థినులు ఒక్కరికి ఒక్కరూ రాఖీ కట్టి హ్యాపీ రక్షా బంధన్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకుంటూ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## మార్కండేయ ఆలయంలో జంధ్యాల పౌర్ణమి వేడుకలు



**ఖానాపూర్, ఆగస్టు 28 ( ప్రజా జ్యోతి ) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని శివ భక్త మార్కండేయ ఆలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జంధ్యాల పౌర్ణమి రక్షాబంధన వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా శ్రీ గణపతి, మార్కండేయుడు, శివపార్వతులకు అభిషేకం, అర్చనలు, ప్రత్యేక పూజలు అర్చకులు పిస్పాటి పాపారావు శర్మ వేద మంత్రాల మధ్య చేశారు. తర్వాత పద్మశాలి కుల బాంధవులు అందరూ సామూహికంగా నూలు పోగులతోకూడిన గాయత్రి(జంధ్యాలను) వేసుకోవడం జరిగింది. కుల బాంధవులు అందరూ ఒకరికి ఒకరు రాఖీని కట్టుకుంటూ నేను మీకు రక్ష మీరు మాకు రక్ష మన అందరం కలిసి దేశానిరక్ష అని చెప్పుకున్నారు. ఈ పండుగ పద్మశాలీలకు అత్యంత ప్రీతికరమైన పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డబ్బా శ్రీనివాస్, గడుదాస్ రవిచరణ్, భీమణతి గంగరాజం, రమేష్, నరేష్, బీమేష్ తదితరులు కుల పెద్దలు పాల్గొన్నారు.

## నర్సరీ బాలుడిని చితకబాదిన టీచర్

- -మానవత్వం లేని టీచర్ పిల్లాడిపై ప్రతాపం
- --బోథ్ వేదం పాఠశాలలో ఘటన
- -ఎనిమిది నిమిషాల పాటు కొట్టిన వైనం
- --బాలుడి చెవి, చెంప, వీపు పై గాయాలు
- -పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయురాలిపై కేసు నమోదు



**బోథ్, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రలోని వేదం పాఠశాలలో నర్సరీ చదువుతున్న రుద్వేద్ రెడ్డిని ఓ ఉపాధ్యాయురాలు చితకబాదిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. బుధవారం విద్యార్థి రుద్వేద్ రెడ్డినీ తరగతి గదిలో తీవ్రంగా కొట్టడంతో చెవి, చెంపలు, వీపుపై వాతలు ఏర్పడ్డాయి. అలాగే ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెపితే ఇంకా కొడతానని టీచర్ చెప్పడంతో విద్యార్థి భయంతో తల్లిదండ్రులకు చెప్పలేదు. కానీ విద్యార్థి తల్లి బాబు ఒంటిపై గాయాలను గమనించి అడగగా తన టీచర్ కొట్టిందని వెక్కివెక్కి ఏడ్చుకుంటూ చెప్పాడు. దీంతో తల్లిదండ్రులు గురువారం టీచర్ ను నిలదీశారు. కానీ సదరు టీచర్ మొదట తాను కొట్టలేదని ఇద్దరు విద్యార్థులు కొట్టుకోవడంతో గాయాలు అయ్యాయని బుకాయించిందని తల్లిదండ్రులు తెలిపారు. కానీ సీసీ టీవీ కెమెరా వీడియోను పరిశీలించగా 8 నిమిషాల పాటు ఏకదాటిగా ఆమె విద్యార్థి చెవును పిండుతూ తీవ్రంగా కొడుతూనే ఉంది. అప్పటికీ ఆ వీడియోలో తాను కాదని చెప్పిందని వారు పేర్కొన్నారు. తరువాత విద్యార్థి లెటర్స్ రాయక పోవడంతో తాను కొట్టానని ఒప్పుకుందని వారు తెలిపారు. దీంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పురుషోత్తం తెలిపారు. విద్యార్థిని కొట్టిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఈ విషయం జిల్లా వ్యాప్తంగా చర్చనీయంశంగా మారింది.

## ఖానాపూర్ బీఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా రక్షాబంధన్

పాల్గొన్న అసెంబ్లీ ఇంచార్జ్ జాన్సన్ నాయక్



**ఖానాపూర్, ఆగస్టు 28 (తెలుగుప్రభ) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలో శుక్రవారం రాఖీ పౌర్ణమి పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఖానాపూర్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. సందర్భంగా ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ కు బంజారా సోదరీమణులు, స్థానిక మహిళా కౌన్సిలర్లు, మలేషియా బాధిత కుటుంబ సభ్యులు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భూక్యా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ, రక్షాబంధన్ పండుగ అన్నాచెల్లెళు అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, నమ్మకం, రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తలారి భాగ్యలక్ష్మి, గురిజాల రామ, రాచకొండ స్వప్న, యమునూరి జ్యోతి మహిళా కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ నంబర్ ప్లేట్ ఏర్పాటు చేసిన నిందితుడు రిమాండ్

- ఇద్దరిపై చీటింగ్ కేసు నమోదు వాహనం సీజ్
- నేరాల నుంచి తప్పించుకు నేందుకు వాహనానికి తప్పుడు నంబర్ ప్లేట్ ఏర్పాటు
- నకిలీ నంబర్లు, నంబర్ ప్లేట్ ట్యాంపరింగ్‌పై కఠిన చర్యలు
- ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 28, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనా నికి నకిలీ నంబర్ ప్లేట్ ఏర్పాటు చేసి, పోలీసుల తనిఖీల నుంచి, నేరాల నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి, వాహ నాన్ని సీజ్ చేసినట్లు ఆది లాబాద్ టూ టౌన్ ఇన్స్పెక్ట ర్ కె. నాగరాజు తెలిపారు. భీంసరి గ్రామానికి చెందిన అలిగేటి నర్సింగ్ (43), అలిగేటి తిరుపతి (38) సోదరులు. వీరిలో నర్సింగ్ తన వద్ద ఉన్న యాక్టివా స్కూటీ అసలు రిజిస్ట్రేషన్ నంబర్ 01 0779 కాగా, పోలీసుల తనిఖీల నుంచి, నేరాల నుంచి తప్పించుకునే ఉద్దేశంతో వాహనం వెనుక భాగంలో 01 ూజ 0770 అనే తప్పుడు నంబర్‌ను ఏ ర్పాటు చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఈ క్రమంలో ఆగస్టు 27న సాయంత్రం ఆ దిలాబాద్ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వ హిస్తుండగా, నిందితుడి స్కూటీని ఆపి పత్రాలు పరి శీలించేందుకు ప్రయత్నించారు. వాహనం ముందు, వెను క వేర్వేరు నంబర్లు ఉండటా న్ని పోలీసులు గుర్తించారు. అనంతరం విచారణ చేపట్టి వాహనానికి నకిలీ నంబర్ ప్లేట్ ఏర్పాటు చేసిన విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేయగా, ప్రధాన నిందితుడు అలిగేటి నర్సింగ్‌ను రిమాండ్‌కు తరలించారు. నకిలీ నంబర్ ప్లేట్ ఏర్పాటు చేసిన యాక్టివా స్కూటీని పోలీసులు సీజ్ చేశారు వాహనాలకు నకిలీ నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేయడం, నంబర్ ప్లేట్లను ట్యాంపరింగ్ చేయడం చట్టవిరుద్ధమని ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని ఆదిలాబాద్ టూటౌన్ ఇన్స్పెక్టర్ కె.నాగరాజు హెచ్చరించారు.

## ఎమ్మెల్యే నివాసంలో రాఖీ పండగ సందడి

ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌కు మహిళా కార్యకర్తల ఆత్మీయుల శుభాకాంక్షలు



**ఖానాపూర్ ఆగస్టు 28( ప్రజా జ్యోతి )** ఆడపడుచులకు అత్యంత ప్రీతి పాత్రమైన రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఉట్నూర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కి ఆయన సోదరీమణులు, కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యకర్తలు రాఖీలు కట్టి ఆత్మీయంగా రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిళా కార్యకర్తల ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు. రాఖీ బంధం సోదర ప్రేమకు, ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. మహిళల సంక్షేమం, భద్రత అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు బుజ్జి పటేల్ దుర్పద ఆయన కుటుంబ సభ్యులతో పాటు ఆయా ప్రాంతాల నుండి విచ్చేసిన మహిళ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేకు రాఖీ కట్టి సోదరత్వాన్ని చాటి చెప్పి శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు అందజేశి సోదరత్వాన్ని చాటిచెప్పారు

## చనాక- కొరాట ఇరిగేషన్ ప్రాజెక్ట్ భూ నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం అంద జేయాలి

జిల్లా కలెక్టర్ రాజర్షిషా





**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 28, (ప్రజా జ్యోతి )** చనాక–కొరాట ఇరిగేషన్ ప్రాజెక్ట్ భూ నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం అందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో చనాక– కొరాట ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి నిర్వాసితులు, బాధితుల సమస్యల పరిష్కారంపై ఆయా మండలాల తహశీల్దార్లు, అధికా రులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రాజెక్టు పరిధిలో మిగిలి ఉన్న సుమారు రూ. 55 కోట్ల నిధులను, సెప్టెంబర్ 30 లోగా పూర్తి చేయాల్సిన 487 ఎకరాల భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. సేకరించిన భూములకు సంబంధించిన నష్టపరిహార మొత్తాన్ని అర్హులైన రైతులందరికీ ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే డిస్ట్రిబ్యూట్ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు పరిధిలోని రైతులందరికీ సకాలంలో న్యాయం జరిగేలా అధికార యంత్రాంగం బాధ్యతాయుతంగా పని చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్డీ ఓ జగదీశ్వర్ రావు, ఏవో వర్మ, భోరాజ్, భీంపూర్, జైనథ్, తాంసి తహశీల్దార్లు బాబు సింగ్, రమే ష్, నారాయణ, గణేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురైన అల్లం వారి కుంట ను సర్వే చేసిన అధికారులు

**జన్నారం,ఆగస్ట్28(ప్రజాజ్యోతి)**జన్నారం మండలం రేండ్లగూడ గ్రామంలోని సర్వే నెంబర్ 160,161లో ఉన్న దాదాపు 25 ఎకరాల అల్లం వారి కుంట కబ్జాకు గురైందని గత కొన్ని రోజులుగా గ్రామానికి చెందిన సముద్రాల శంకర్,దాసరి తిరుపతి, ఆకుల మధు,దస్తగిరి,శ్రీనివాస్ లతో పాటు మరికొందరు అధికారులకు వినతి పత్రాలు అందచేశారు,కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించారు.సముద్రాల శంకర్ అనే గ్రామస్తుడు జన్నారం నుండి మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహించి రేండ్లగూడ గ్రామంలో అల్లం వారి కుంట కబ్జాకు గురైందని, కబ్జాకు గురైన చెరువును సర్వే చేసి, కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతిపత్రం అందజేశాడు. కబ్జాకు గురైన చెరువును సర్వే చేయాలని జిలా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సర్వే చేయడం ఆలస్యం కావడంతో వారు మళ్ళీ శుక్రవారం రోజున తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసన కార్యక్రమం చేపట్టడంతో రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు పోలీసు వారి సహకారంతో శుక్రవారం రోజున



రేండ్లగూడ గ్రామానికి వెళ్లి కబ్జాకు గురైన అల్లం వారి కుంటను సర్వే చేశారు.ఈ సందర్భంగా తహశీల్దార్ బక్కయ్య మాట్లాడుతూ వారం రోజుల్లో నివేదిక తయారు చేసి కలెక్టర్ కి పంపిస్తామని తెలిపారు. ఈ సర్వే లో గిర్దావర్ వెంకటేశం,జన్నారం నీటిపారుదల శాఖ డిప్యూటీ ఈఈ వెంకటేశం, ఏఈఈ శ్రవణ్, మండల సర్వేయర్ దినేష్,వర్క్ ఇన్‌స్పెక్టర్ మామిడి శంకర్, జీపీఓ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దండేపల్లిలో వైభవంగా యజ్ఞోపవీత ధారణ వేడుకలు

**దండేపల్లి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):**నూలు పౌర్ణమి (జంధ్యాల పౌర్ణమి)ని పురస్కరించుకుని దండేపల్లిలోని స్థానిక మార్కండేయ స్వామి ఆలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పద్మశాలీలకు సామూహిక యజ్ఞోపవీత ధారణ మహోత్సవం నిర్వహించారు.ఆలయ పురోహితుడు కిషన్ పర్యవేక్షణలో భక్తులు జప అర్చనాదులు జరిపి, గాయత్రీ మంత్రోచ్చారణల నడుమ పవిత్ర యజ్ఞోపవీతాన్ని (జంధ్యం) ధరించారు.ఈ సందర్భంగా పురోహితులు మాట్లాడుతూ యజ్ఞోపవీతం సాక్షాత్తూ గాయత్రీదేవి స్వరూపమని, దీనిని ధరించడం వల్ల జ్ఞానాభివృద్ధి, ఆయురారోగ్యాలు చేకూరుతాయని తెలిపారు.అనంతరం భక్తులు శ్రీ మార్కండేయస్వామివారిని దర్శించుకుని, శ్రావణ పౌర్ణమి ప్రత్యేక పూజలను



భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, కులస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లపై 'అధికార' పెత్తనం వద్దు!

పేదల ఇళ్లను అధికారులే నిర్ణయిస్తారా?

గ్రామసభలోనే లబ్ధిదారులను తేల్చాలి: జీవన్



**ఆసిఫాబాద్, ఆగస్టు 28 ప్రజా జ్యోతి** పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారుల ఎంపికపై రాజకీయంగా చర్చ మొదలైంది. ఎంపిక ప్రక్రియలో అధికారుల ఏకపక్ష నిర్ణయాలకు తావివ్వకుండా గ్రామస్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలని నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు జీవన్ డిమాండ్ చేశారు. గ్రామ ప్రజలకు తెలియకుండా, పైస్థాయిలో పేర్లు ఖరారు చేసి పంపించే విధానం సరికాదని ఆయన స్పష్టం చేశారు.ప్రస్తుతం ఇళ్ల ఎంపిక ప్రక్రియలో విధులు నిర్వహిస్తున్న ప్రత్యేక అధికారుల స్థానంలో గ్రామస్థాయిలోని ఇందిరమ్మ కమిటీలకు పూర్తి బాధ్యతలు అప్పగించాలని జీవన్ కోరారు. గ్రామ ప్రజలు, స్థానిక కాంగ్రెస్ నాయకుల భాగస్వామ్యంతో అర్హులను గుర్తించాలని అన్నారు. అధికారులు కార్యాలయాల్లో కూర్చొని జాబితాలు తయారు చేయడం కాకుండా.. గ్రామాల్లో పర్యటించి పేదల వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని సూచించారు.సొంత ఇల్లు లేని కుటుంబాలు, నిజమైన నిరుపేదలు, వృద్ధులు, వితంతువులు, గుడిసెల్లో జీవనం సాగిస్తున్న కుటుంబాలను గుర్తించి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని జీవన్ పేర్కొన్నారు. ప్రభుత్వం గ్రామాల వారీగా ఇళ్ల సంఖ్యను కేటాయించిన తర్వాత లబ్ధిదారుల ఎంపికను మాత్రం స్థానికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

**గ్రామసభే అసలు గీటురాయి**

ఇందిరమ్మ ఇళ్లకు ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను ప్రత్యేక గ్రామసభలో ప్రజల సమక్షంలో బహిరంగంగా చదివి వినిపించాలని జీవన్ అన్నారు. ప్రతి పేరుపై ప్రజలకు అభ్యంతరాలు, సూచనలు తెలిపే అవకాశం కల్పించాలని, వాటిని పరిశీలించిన తర్వాతే తుది జాబితాను ఖరారు చేయాలని డిమాండ్ చేశారు. ఎంపికైన వారి జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయంలో బహిరంగంగా ప్రదర్శించాలని కోరారు. పేదల కోసం ఉద్దేశించిన పథకంలో అర్హులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోబోమని జీవన్ హెచ్చరించారు. రాజకీయ పలుకుబడి, అధికారుల ఇష్టారాజ్యానికి తావులేకుండా నిజమైన అర్హులకు మాత్రమే ఇళ్లు దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం పక్కదారి పట్టకుండా తక్షణమే పారదర్శకమైన ఎంపిక విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఇప్పమాడ లో రైతు కూలి సంఘం పోస్టర్లు విడుదలలి



**ఖానాపూర్, ఆగస్టు 28 ( ప్రజా జ్యోతి ) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని బీర్నంది, ఇప్ప మడ గ్రామాల్లో అఖిలభారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వాల్ పోస్టర్లు విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర తొమ్మిదవ మహాసభలు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్ లో వచ్చేనెల 8, 9 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని, మహాసభలను విజయవంతం చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం ఉమ్మడి జిల్లా, నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపాలి కోరారు. ఈ యొక్క రాష్ట్ర మహాసభలలో రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో ఇప్పటివరకు చేసినటువంటి కార్యక్రమాల గురించి చర్చించి, భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందని, జిల్లా నుండి పెద్ద ఎత్తున రైతు కూలీలు అందరూ కదిలి రావాలని ఈ యొక్క మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గోగు శేఖర్, గూట్లప్రసాద్, తోటి ఆశన్న, జాడి లింగన్న, ఆల్ పట్ల చిన్న రాజన్న, రత్నాల రాజలింగు, జూపల్లి గంగన్న, మేస్త్రం దంబాయి, మేస్త్రం సతీష్, తొడసం భీంరావు, పేంద్రం అర్జున్, తొడసం భీంరావు, ఆత్రం అరుణ్, పేంద్రం బాపూరావు, మేస్త్రం ఇందు బాయి, తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు రాఖీ కట్టిన సోదరీమణి శ్రీలేఖ



**నేరడిగొండ ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):** తోబుట్టువుల ప్రేమానురాగాలకు, ఆప్యాయతలకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి వేడుకలను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం ఉదయం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోదరీమణి శ్రీలేఖ ఆయనకు రాఖీ కట్టి, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. అక్కాతమ్ముళ్లు, అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న పవిత్రమైన అనుబంధాన్ని రాఖీ పండుగ ప్రతిబింబిస్తుందన్నారు. తోబుట్టువుల మధ్య ప్రేమానురాగాలు, అనుబంధం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ రాఖీ పౌర్ణమి ప్రతి కుటుంబంలో సంతోషాన్ని, శాంతిని, సౌభాగ్యాన్ని నింపాలని కోరుకున్నారు.ఈ వేడుకల్లో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొని ఒకరికొకరు రాఖీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నియోజకవర్గంలోని ఆడపడుచులందరికీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రత్యేక రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు అందజేశారు.

## తాళ్లపేట్ రేంజ్ పరిధిలో ఘనంగా 'వృక్షాబంధన్'




**దండేపల్లి,ఆగస్ట్ (ప్రజాజ్యోతి)**"వృక్షో రక్షితి రక్షితః" అనే సందేశాన్ని చాటుతూ అటవీ శాఖ ఆధ్వర్యంలో తాళ్లపేట్ రేంజ్ పరిధిలో శుక్రవారం 'వృక్షాబంధన్' కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. చెట్లను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని తెలియజేస్తూ, వృక్షాలకు రాఖీలు కట్టి వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ, అడవుల ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది.?ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బందితో పాటు విద్యార్థులు, స్థానిక గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని చెట్లకు రాఖీలు కట్టారు.

## అటవీ శాఖ ఆధ్వర్యంలో వృక్షాబంధన్ కార్యక్రమం



**జన్నారం,ఆగస్ట్28(ప్రజాజ్యోతి)** జన్నారం ఎఫ్డీవో రామ్మోహన్ ఆదేశాల మేరకు ఎఫ్.ఆర్.ఓ బాబా ఖాదర్ వలీ ఆధ్వర్యంలో డివిజన్లోని జన్నారం మరియు ఇందన పెల్లి రేంజ్ లలో గ్రామస్తులు మరియు పాఠశాల విద్యార్థుల సహకారంతో శుక్రవారం రోజున వృక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. వృక్ష బంధన్ కార్యక్రమంలో భాగంగా చెట్లకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ఎఫ్.ఆర్.ఓ బాబా ఖాదర్ వలీ మాట్లాడుతూ వృక్ష సంరక్షణ, అటవీ పరిరక్షణ, పర్యావరణ సమతుల్యత మరియు వన్యప్రాణుల సంరక్షణ మన అందరి బాధ్యత అని, వాటిని సంరక్షించుకోవడం వలన కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. భవిష్యత్తు తరాల కోసం అడవులను, వృక్షాలను సంరక్షించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## రాఖీ పౌర్ణమి సందడి

**ఆడపడుచులకు రక్షగా ఉంటా**

**శ్యాంనాయక్‌కు రాఖీలు కట్టిన మహిళా నాయకులు**





**ఆసిఫాబాద్, ఆగస్టు 28 ప్రజా జ్యోతి** రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి అజ్మీర శ్యాంనాయక్ క్యాంపు కార్యాలయంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళా నాయకురాలు, ఏఎంసీ చైర్మన్ మంగతో పాటు పలువురు మహిళా నాయకులు శ్యాంనాయక్‌కు రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్యాం నాయక్ మాట్లాడుతూ.. రాఖీ పౌర్ణమి అన్నాచెల్లెళ్ల అనుబంధానికి, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. జగతికి శ్రీరాముడు రక్షగా ఉన్నట్లే నియోజకవర్గంలోని ఆడపడుచులకు తాను రక్షగా ఉంటానని భరోసా ఇచ్చారు. మహిళల సంక్షేమం, భద్రతకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని తెలిపారు. అనంతరం మహిళా నాయకులకు శ్యాంనాయక్ కానుకలు వారు అందించి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. మహిళా నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆత్మీయంగా వేడుకల్లో పాల్గొన్నారు. దీంతో క్యాంపు కార్యాలయంలో పండుగ వాతావరణం నెలకొంది. వారు పేర్కొన్నారు

## దండేపల్లి మండలంలో ఘనంగా రాఖీ వేడుకలు





**దండేపల్లి, ఆగస్టు 28(ప్రజాజ్యోతి):** మండలవ్యాప్తంగా శుక్ర వారం రాఖీ పౌర్ణమి (రక్షాబంధన్) వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. అక్కాచెల్లెళ్లు తమ సోదరుల క్షేమాన్ని కోరుకుంటూ, వారి ఆయురారోగ్యాలు వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ అనుబంధానికి ప్రతీకగా రాఖీలు కట్టారు. ఉదయం నుంచే గ్రామాలు, పట్టణాల్లోని ఇళ్లు పండుగ శోభతో కిటకిటలాడాయి. సోదరీమణులు తమ సోదరులకు నుదుటన తిలకం దిద్ది, రాఖీ కట్టి మధురపదార్థాలు తినిపించారు. సోదరులు తమ అక్కాచెల్లెళ్ల కు కానుకలు అందించి, ఎల్లవేళలా రక్షణగా ఉంటామని హామీ ఇచ్చారు. మండలకేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లోని ఆల యాలు, ప్రభుత్వ పాఠశాలలు, సంఘ భవనాల్లో రాఖీ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. సోదరీమణుల రాకపోకలతో మండలంలోని ప్రధాన రహదారులు, బస్టాండ్లు సందడిగా మారాయి. ఈ పండుగతో మండలవ్యాప్తంగా అన్నాచెల్లెళ్ల ప్రేమానురాగాలు విరబూసాయి.

## శ్రావణ పౌర్ణమి వేళ.. స్వామివారి సేవలో భక్తులు

**-గూడెం గుట్టలో భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతాలు**



**దండేపల్లి,ఆగస్ట్ 28(ప్రజాజ్యోతి ):** మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం గూడెం గుట్టలో వెలసిన శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో శ్రావణ పౌర్ణమి పురస్కరించుకుని భక్తుల రద్దీ నెల కొంది. శుక్రవారం వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా సుమారు 166 మంది దంపతులు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన కార్య నిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది అర్చకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. క్యూలైన్లు, మంచినీటి సదుపాయం, వాహనాల నియంత్రణ చర్యలు చేపట్టారు. స్వామి వారి లడ్డూ, పులిహోర ప్రసాద విక్రయాలతో పాటు దేవస్థానం తరఫున భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు.

## 30న తాళ్లపేటలో ఉచిత వైద్య శిబిరం

**దండేపల్లి,ఆగస్ట్ 28(ప్రజాజ్యోతి):**తాళ్లపేట స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఈ ఆదివారం (30వ తేదీ) ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నట్లు కార్తికేయన్ ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ చుంచు రాధికా కిరణ్ తెలిపారు. ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు ఈ శిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో బి.పి, షుగర్ పరీక్షలు,?స్త్రీల ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు,పిల్లల వైద్య పరీక్షలు,?సాధారణ వైద్య సలహాలు, ఉచితంగా రక్త పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ చేయడం జరుగుతుంది అన్నారు. పరిసర ప్రాంత ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డాక్టర్ రాధికా కిరణ్ కోరారు. ఇతర వివరాల కోసం 888 666 1234 ఫోన్ నంబరులో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

## మాటూరి జయరాజ్‌కు రాఖీ కట్టిన ఎమ్మెల్యే కోవా లక్ష్మి



**ఆసిఫాబాద్, ఆగస్టు 28 ప్రజాజ్యోతి** రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం రక్షా బంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవా లక్ష్మి, బీఆర్ ఎస్ జిల్లా నాయకుడు మాటూరి జయరాజ్‌కు రాఖీ కట్టి శుభా కాంక్షలు తెలిపారు. సోదరభావం, ఆత్మీయతకు రక్షాబంధన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. అన్నదమ్ముల అనుబంధాన్ని మరింత బలోపేతం చేసేలా ఇలాంటి వేడుకలు దోహదపడతాయని అన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొనడం మంచి సంప్రదా యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు హైమాద్ బాయ్, సీనియర్ నాయకుడు జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.


## పోలీస్ నియామకాల కోసం ఉచిత శిక్షణ కొరకు ఎంపికైన 160 మంది అభ్యర్థులకు 3 నెలల పాటు (90) రోజుల వరకు ఫిజికల్ ట్రైనింగ్‌తో పాటు ప్రిలిమ్స్, మెయిన్స్, తెలుగు, ఇంగ్లీష్ సబ్జెక్టుల్లో ప్రత్యేక శిక్షణ

శిక్షణ పూర్తయ్యే వరకు ఉచిత వసతి, భోజన సౌకర్యం:
శిక్షణ సమయంలో అభ్యర్థులు తమ వెంట తీసుకురావలసిన కనీస వస్తువులు(1) బెడ్ షీట్ (2)ప్లేట్ (3) గ్లాస్ (4)సబ్బులు మరియు వ్యక్తిగత పరిశుభ్రత అవసరమైన వస్తువులు (5) శిక్షణ కాలానికి సరిపడే దుస్తులు (6)ట్రైనింగు అనువైన షూస్:
అభ్యర్థులు రిపోర్టింగ్ సమయంలో అవసరా లకు సంబంధించిన వస్తువులతో సిద్ధంగా హాజరు కావాలి, జిల్లా ఎస్పీ నీతికపత్:

**ఆగస్ట్28,సిర్పూర్ (టి) కానిస్టేన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు పోలీస్ ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నియామకాల కోసం ఉచిత శిక్షణ కొరకు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో జిల్లావ్యాప్తంగా నిరుద్యోగ యువతీ యువకుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఎంపికైన 160 మంది అభ్యర్థులకు 3 నెలల పాటు (90) రోజుల వరకు ఉచిత పోలీస్ కోచింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ నితికా పంత్, తెలిపారు. పోలీస్ నియామకాల్లో విజయం సాధించేందుకు అభ్యర్థులు కేవలం రాత పరీక్షల్లోనే కాకుండా ఫిజికల్ ఈవెంట్స్‌లో కూడా అర్హత సాధించడం అత్యంత కీలకమని ఎస్పీ పేర్కొన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని అభ్యర్థులకు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించే విధంగా ప్రత్యేక ఫిజికల్ ట్రైనింగ్‌తో పాటు రాత పరీక్షలకు అవసరమైన వివిధ అంశాల్లో నిపుణులచే తరగతులు నిర్వహించనున్నట్లు ఎస్పీ నీతిక పంత్ తెలిపారు. ఎస్పీ నీతిక తెలిపిన వివరాల ప్రకారం. రోజువారీ శిక్షణ కార్యక్రమంశ్రీశ భాగంగా ప్రతిరోజు ఉదయం 6:00 గంటల నుంచి 7:30 గంటల వరకు అభ్యర్థులకు పోలీస్ నియామకాల్లో నిర్వహించే ఫిజికల్ ఈవెంట్స్‌లో అర్హత సాధించేందుకు ప్రత్యేక ఫిజికల్ ట్రైనింగ్ అందించబడుతుందని జిల్లా ఎస్పీ నీతిక పంత్ అన్నారు.రన్నింగ్, ఫిజికల్ ఫిట్‌నెస్, స్టామినా, ఇతర శారీరక దారుఢ్య అంశాల్లో అభ్యర్థులకు అవసరమైన శిక్షణ, మార్గదర్శకత్వం అందిస్తూ వారు ఫిజికల్ టెస్ట్‌లలో ఉత్తమ ప్రతిభ కనబరిచేలా తీర్చి దిద్దబడుతారని ఆశ భావం వ్యక్తం చేశారు. అనంతరం ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు అభ్యర్థులకు రాత పరీక్షలకు సంబంధించిన ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలతోపాటు తెలుగు అదేవిధంగా ఇంగ్లీష్ సబ్జెక్టుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రాత పరీక్షల్లో మంచి మార్కులు సాధించే విధంగా సబ్జెక్ట్ వారీగా బోధన,పరీక్షా విధానం, ముఖ్యమైన అంశాలు, ప్రశ్నల సరళి, సమయపాలన తదితర అంశాలపై అభ్యర్థులకు సమగ్ర మార్గదర్శకత్వం అందించబడు తుందని జిల్లా ఎస్పీ నీతిక పంత్ అన్నారు. ఉచిత వసతి, భోజన సౌకర్యంఈ శిక్షణ కార్యక్రమానికి ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ పూర్తయ్యే వరకు ఉచిత వసతి అదేవిధంగా భోజన సౌకర్యాలను జిల్లా పోలీస్ శాఖ ద్వారా కల్పించడం జరుగుతుందని అన్నారు.దీంతో అభ్యర్థులు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో శిక్షణపై దృష్టి సారించే అవకాశం ఉంటుందని ఎస్పీ నీతిక తెలిపారు. శిక్షణ సమయంలో అభ్యర్థులు వెంట తీసుకురావలసిన కనీస వస్తువులు శిక్షణకు హాజరయ్యే అభ్యర్థులు 90 రోజుల పాటు వసతి కల్పించనున్నందున, తమ వ్యక్తిగత అవసరాలకు సంబంధించిన కింది కనీస వస్తువులు

1. బెడ్‌షీట్
2. ప్లేట్
3. గ్లాస్
4. సబ్బులు మరియు వ్యక్తిగత పరిశుభ్రతకు అవసరమైన వస్తువులు
5. శిక్షణ కాలానికి సరిపడే దుస్తులు
6. ఫిజికల్ ట్రైనింగ్‌కు అనువైన షూస్
7. ఇతర వ్యక్తిగత అవసరాలకు సంబంధించిన కనీస వస్తువులు

అభ్యర్థులు రిపోర్టింగ్ సమయంలో పై వస్తువులతో సిద్ధంగా హాజరు కావాలని జిల్లా పోలీస్ శాఖ, జిల్లా ఎస్పీ నీతిక శిక్షణకు ఎంపికైన అభ్యర్థులను సూచించారు.
శిక్షణ కార్యక్రమం ముఖ్య వివరాలు
ఎంపికైన అభ్యర్థులు 160 మంది.శిక్షణ వ్యవధి:90 రోజులు
శిక్షణ ప్రారంభ తేదీ: 31-08-2026,ఫిజికల్ ట్రైనింగ్:ఉదయం 6:00 గంటల నుంచి 7:30 గంటల వరకు ఉంటుందని జిల్లా ఎస్పీ నీతిక పంత్ అన్నారు.




అకాడమిక్ క్లాసులు: ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఉంటాయని తెలిపారు.
అకాడమిక్ సబ్జెక్టులు: ప్రిలిమ్స్, మెయిన్స్, తెలుగు, ఇంగ్లీష్,వసతి, భోజనం పూర్తిగా ఉచితమన్నారు
శిక్షణ వేదిక: జిల్లా పోలీస్ కార్యాలయం, కుమురం భీమ్ ఆసిఫాబాద్ నియామకమైన అభ్యర్థులు రిపోర్టింగ్ చేయవలసిన తేదీ: 30-08-2026 ఉదయం 11:00 గంటల వరకు హాజరుకావాలని అభ్యర్థులకు జిల్లా ఎస్పీ నీతిక పంత్ సూచించారు.ఎంపికైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణ, సమయ పాలన, పట్టుదలతో శిక్షణ పొందాలని జిల్లా ఎస్పీ నితికా పంత్ అన్నారు. ఫిజికల్ ట్రైనింగ్‌లో క్రమం తప్పకుండా పాల్గొనడంతో పాటు, అకాడమిక్ క్లాసులకు కూడా తప్పనిసరిగా హాజరవుతూ ప్రతిరోజూ స్వీయ అధ్యయనం చేయాలని సూచించారు. పోలీస్ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఉన్న అభ్యర్థులు శిక్షణ కాలాన్ని అత్యంత విలువైనదిగా భావించి, ప్రతి రోజును తమ లక్ష్య సాధనకు ఉపయోగించు కోవాలని అన్నారు. “కలలు కనండి... కష్టపడండి... విజయం మీ సొంతం చేసుకోండి” అనే స్ఫూర్తితో ముందుకు సాగాలని, శిక్షణలో అందించే ప్రతి సూచనలను పాటిస్తూ ఫిజికల్ అదేవిధంగా రాత పరీక్షలకు సమగ్రంగా సిద్ధం కావాలని ఎస్పీ నీతిక సూచించారు.జిల్లాలోని యువతకు పోలీస్ ఉద్యోగాలపై అవగాహన కల్పించడంతో పాటు, వారికి అవసరమైన ఫిజికల్, అకాడమిక్ మరియు మానసిక సన్నద్ధత కల్పించడం ద్వారా ఎక్కువ మంది అభ్యర్థులు పోలీస్ నియామకాల్లో విజయం సాధించేలా జిల్లా పోలీస్ శాఖ తన వంతు సహకారం అందిస్తుందని జిల్లా ఎస్పీ నీతిక పంత్ తెలిపారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ శాఖ అందిస్తున్న ఈ అరుదైన ఉచిత శిక్షణ, వసతి అదేవిధంగా భోజన సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని, క్రమశిక్షణతో శిక్షణ పొంది పోలీస్ ఉద్యోగాన్ని సాధించాలని జిల్లా ఎస్పీ నితికా పంత్, అభ్యర్థు లకు ఆకాంక్షించారు.

## శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో ఘనంగా ‘శశిరేఖ పరిణయం’ చిందు యక్షగానం



**దండేపల్లి ఆగస్ట్ 28(ప్రజాజ్యోతి):**తెలంగాణ ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వుల మేరకు దండేపల్లి మండలంలోని గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో పౌర్ణమిని పురస్కరించుకుని సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీ రాయిల లక్ష్మీ నర్సయ్య బృందం ప్రదర్శించిన ‘శశిరేఖ పరిణయము’ చిందు యక్షగానం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.పౌర్ణమి పవిత్ర ఘడియల్లో స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఈ జానపద కళారూపం ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచింది. కళాకారులు తమ అద్భుత అభినయంతో, సంభాషణలతో శశిరేఖ పరిణయ ఘట్టాన్ని కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. ప్రాచీన కళారూపాలను ఆదరిస్తూ, దేవాలయాల్లో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించ డం పట్ల స్థానిక భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రజలకు రక్షణ కల్పించే పోలీసులకు రాఖీ కట్టిన చిన్నారి ఆద్రిక



**దిలావర్ పూర్ , ఆగస్టు 28,( ప్రజాజ్యోతి ).**రాఖీ పౌర్ణమి సందర్భంగా దిలావర్ పూర్ మండలంలో ప్రజల రక్షణ కోసం నిత్యం విధుల్లో నిమగ్నులై ఉండే పోలీసులకు రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆద్రిక అనే చిన్నారి అపురూపమైన గౌరవం చాటింది దిలావర్పూర్ మండలంలో పహారా నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది వద్దకు వెళ్లిన ఆద్రిక వారికి రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించింది పోలీసులను అన్నదమ్ములుగా భావించి చూపిన ఆప్యాయత అందర్నీ ఆకట్టుకుంది ప్రజలకు రక్షణ కల్పించే పోలీసుల ఆద్రిక చూపిన అభిమానం పలువురి ప్రశంసలు కురిపించారు. రక్షకులకే రక్షాబంధన్ అంటూ కొనియాడారు. ఆ చిన్నారి చూపిన ప్రేమ గౌరవం చూసి వాళ్ల తండ్రి అయినటువంటి ప్రశాంత్ కు ధన్యవాదాలు తెలిపారు